# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- చిట్యాల,రామన్నపేట మండలాల్లో ఎన్నికల ప్రచారం



చిట్యాల : గుండ్రాంపల్లిలో కరపత్రం చూపించి బీఆర్ఎస్‌కు ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి, చెరుకు సుధాకర్

చిట్యాల, నవంబర్ 1 : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి మరోసారి అశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఏపూరు, గుండ్రాంపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన బహిరంగ సభలలో మాట్లాడుతూ తాను నిరంతరం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో ఏ రోజు ఎలాంటి దౌర్జన్యాలకు తావు లేకుండా అన్నివర్గాల ప్రజలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జీవించేలా చూస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ ఇంత కాలం సొంత ఇంటికి దూరమైన బాధ ఉండేదని ఇప్పుడు మళ్లీ తన సొంత ఇంటికి వచ్చానని అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొలనుసునీత, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచులు రత్నం పుష్ప, కక్కిరేణి బొందయ్య, మర్రి జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అవుల అయిలయ్య, రాచకొండ కిష్టయ్య, యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, పాలెం మల్లేశం, మోసిన్, శివశంకర్, మధు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ

కట్టంగూర్ : మండలంలోని అక్కలాయిగూడెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు మాగి సైదులు అనారోగ్యంతో, కట్టంగూర్‌కు చెందిన చిత్తలూరి వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఇరువురి మృతదేహాలను బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

## కాంగ్రెసోళ్ల మోసపూరిత మాటలు నమ్మొద్దు

రామన్నపేట : కాంగ్రెసోళ్ల మోస పూరిత మాటలు నమ్మొద్దు అని ఎమ్మెల్యే , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని జనంపల్లి, ఇస్కిళ్ల, ఉత్తటూరు గ్రామాల్లో బుధవారం కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయనకు మద్దతు తెలుపుతూ ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన ర్యాలీల్లో ఆయన మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో ప్రతి గ్రామంలో కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్, నక్క నరేందర్ సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచులు రేఖ యాదయ్య, బందెల యాదయ్య, కోళ్ల స్వామి,ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, బందెల రాములు, కోళ్ల కిషన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



నకిరేకల్‌లో ఇస్త్రీ చేసి ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్



నకిరేకల్: ప్రార్థన చేస్తున్న కౌన్సిలర్ చింతా శివమూర్తి, బీఆర్ఎస్ శ్రేణులు



కేతేపల్లి : ఇనుపాములలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ స్వర్ణలత, పార్టీ నాయకులు

నకిరేకల్, నవంబర్ 1 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని 7వ వార్డు బాబన్‌సాహెబ్ గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలను అందించి, అందులోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, వార్డు కౌన్సిలర్ కొండ శ్రీను, దళిత బంధు కోఆర్డినేటర్ దైద పరమేశ్, గ్రంథాలయ చైర్మన్ కొండ వినయ్, నాయకులు అమీర్‌పాషా పాల్గొన్నారు.

## ఆలయాల్లో పూజలు

నకిరేకల్ : నకిరేకల్ 3వ వార్డు కౌన్సిలర్ చింత శివమూర్తి పట్టణంలోని మూసీరోడ్డులోనున్న వీరబ్రహ్మేంద్రస్వామి, గంగదేవమ్మ ఆలయాల్లో కౌన్సిలర్ దంపతులు పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. అనంతరం చర్చి, మసీదులలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి మరోసారి గెలవాలని ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం వార్డులో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన వెంట నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, తడిసిన సైదిరెడ్డి, ఏర్పుల లింగయ్య, కారింగు సైదులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటికీ తిరుగుతూ..

కేతేపల్లి : మండలంలోని ఇనుపాముల గ్రామంలో బుధవారం జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మీసాల రాగ్ని, కానుగు యాదగిరిగౌడ్, పాల్గొన్నారు.

# నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మ దహనం

నార్కట్‌పల్లి, నవంబర్ 1 : కాంగ్రెస్ ప్రచార సభలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలకేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ మాట్లాడుతూ నేతి విద్యాసాగర్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని, నేతిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడి నర్సింహ, చిరుమర్తి యాదయ్య, సిరిపంగి స్వామి, సైదులు, లక్ష్మణ్, సైదులు, నాగరాజు, హేమంత్, రవి, నాగరాజు పాల్గొన్నారు.



కేతేపల్లి మండల చెరుకుపల్లిలో నేతి విద్యాసాగర్ శవయాత్ర చేస్తున్న దళితులు



నార్కట్‌పల్లి : నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు

## చెరుకుపల్లిలోశవయాత్ర

కేతేపల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నేతి విద్యాసాగర్ స్వగ్రామం కేతేపల్లి మండలం చెరుకుపల్లిలో బుధవారం రాత్రి గ్రామ దళితుల ఆధ్వర్యంలో నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం దహనం చేశారు.

# దళిత ఎమ్మెల్యేను దూషించడం దుర్మార్గ చర్య

- బీఆర్ఎస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు యాతాకుల కిరణ్



నకిరేకల్ : సమావేశంలో మాట్లాడుతున్న యాతాకుల కిరణ్

నకిరేకల్, నవంబర్ 1 : దళిత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను చంపుతామని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ బెదిరించడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాతాకుల కిరణ్ అన్నారు. కట్టంగూర్, నకిరేకల్‌లలో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ ర్యాలీలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నేతి విద్యాసాగర్ దూషించడాన్ని ఖండిస్తూ నకిరేకల్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం దళిత సంఘాలు, బీఆర్ఎస్ ఎస్సీసెల్ ఆధ్వర్యంలోవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నేతి విద్యాసాగర్ గుండాయిజం, రౌడీయిజం చూసి కాంగ్రెస్ పార్టీ ఏ పదవీ ఇవ్వలేదని, కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీ ఆయనకు శాసనమండలిలో పదవి ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేవలం వేముల వీరేశాన్ని గెలిపించాలనే ఉద్దేశంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని తీరుతామని శపథం చేశారు. అనంతరం నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కిరణ్ తెలిపారు. సమావేశంలో దళితబంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, కౌన్సిలర్లు పల్లె విజయ్, చింత శివమూర్తి, మాజీ వార్డు సభ్యులు నల్లగొండ ముత్తమ్మ, నాయకులు మాచర్ల సుదర్శన్, వంటెపాక నరేశ్, దైద అఖిల్ పాల్గొన్నారు.

# నేతి విద్యాసాగర్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- బీఆర్ఎస్ కట్టంగూర్ మండలాధ్యక్షుడు ఏడుకొండలు



విలేకరులతో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు ఏడు కొండలు

కట్టంగూర్ : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖలు చేసి మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు అన్నా రు. కట్టంగూర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాసాగర్ రాజకీయ విమర్శలు చేయకుండా దళిత ఎమ్మెల్యే చిరుమర్తిని వ్యక్తిగతంగా దూషించడం దుర్మార్గమన్నారు. వెంటనే నేతి విద్యాసాగర్ ఎమ్మెల్యే చిరుమర్తికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిచో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం నేతి విద్యాసాగర్‌పై కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో భాస్కర్లబాయి సర్పంచ్ చినపాక పరశురాములు, నాయకులు మేకల రమేశ్, పులిగిల్ల సైదులు, దేవరకొండ నరేశ్, పులిగిల్ల వెంకన్న, ఊట్కూరి శంకర్, మునుగోటి ఉత్తరయ్య, కత్తుల దేవేందర్, పోతరాజు నగేశ్, పొన్నబోయిన శ్రీను, గాదపాక కన్నయ్య, కత్తుల కిరణ్, రమేశ్, గణేశ్, బాల సైదులు పాల్గొన్నారు.

## నేతి బహిరంగ క్షమాపణ చెప్పాలి



విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చిన వెంకట్‌రెడ్డి

చిట్యాల, నవంబర్ 1 : బీఆర్ఎస్ పార్టీకి చెందిన దళిత ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోనేటి కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్ డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నేతి విద్యాసాగర్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, రుద్రవరం యాదయ్య, కొనేటి ఎల్లయ్య, కొల్లోజు శ్రీనివాసు, ఎండీ ము బిన్, నేలపట్ల సంతోష్,ఊషయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ఖండన

శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసిన నేతి విద్యాసాగర్ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్, ఏర్పుల నరేశ్, చెరుకు బాలకృష్ణ, జోగు శ్రీకాంత్, మన్నెం దిలీప్, మేడి నర్సింహ ఒక ప్రకటనలో ఖండించారు. చిరుమర్తికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపించారు.

## కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

చిరుమర్తిని దుర్భాషలాడుతూ నేతి విద్యాసాగర్ మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనమని ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మేడి శంకర్, ఎరసాని గోపాల్, నోముల పురుషోత్తం, గ్యార శేఖర్, ఉస్కిళ్ల రవి, కేవీపీఎస్ నాయకులు ఈసం రాజు, బొడ్డు బాబురావు వేర్వేరు ప్రకటనల్లో విమర్శించారు.